కేటీఆర్‌కు అరుదైన గౌరవం

- అమెరికాలోని ప్రతిష్ఠాత్మక నార్త్‌వెస్టర్న్ వర్సిటీ ప్రత్యేక ఆహ్వానం
- ఐబీసీ-2025 సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని విజ్ఞప్తి
- పదేండ్లలో హైదరాబాద్‌ను అవకాశాల గనిగా మార్చారని కితాబు

హైదరాబాద్, ఫిబ్రవరి 7 (నమస్తే తెలంగాణ): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మాజీ మంత్రి కేటీఆర్‌కు మరో అరుదైన గౌరవం లభించింది. అమెరికాలోని ఇల్లినాయిస్ రాష్ట్రం, ఇవాన్‌స్టన్‌లోని ప్రతిష్ఠాత్మక నార్త్ వెస్టర్న్ యూనివర్సిటీలో ఏప్రిల్ 19న జరిగే 'కెల్లాగ్ ఇండియా బిజినెస్ కాన్ఫరెన్స్-2025'కు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించాలని కేటీఆర్‌కు కేఐబీసీ వైస్ ప్రెసిడెంట్ చెనాక్షా గోరెంట్ల లేఖ రాశారు. తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రిగా కేటీఆర్ పదేండ్లలో రాష్ట్రాన్ని పారిశ్రామిక రంగంలో అగ్రగామిగా తీర్చిదిద్దిన తీరు ఎంతో స్ఫూర్తిదాయకమని ప్రశంసించారు. టీ-హబ్, టీ-వర్క్స్, వీ-హబ్ వంటి వినూత్న ఆలోచనలతో తెలంగాణలో సరికొత్త స్టార్టప్ ఎకోసిస్టమ్ అభివృద్ధి చెందిందని, అది దేశంలోని ఇతర రాష్ట్రాలకు కూడా ఆదర్శంగా నిలిచిందని గుర్తుచేశారు. ప్రపంచ ఇన్నోవేషన్ హబ్‌గా హైదరాబాద్ ప్రత్యేక గుర్తింపు సాధించడంలో కేటీఆర్ కీలక పాత్ర పోషించారని, తెలంగాణ వేదికగా భారత్‌లో పెరిగిన ఈ స్టార్టప్ ఎకో సిస్టమ్ గురించి, సాంకేతికరంగంలో వస్తున్న ఆ విప్లవాత్మక మార్పుల గురించి మరింత తెలుసుకోవాలని అమెరికాలోని బిజినెస్ స్కూల్ విద్యార్థులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని తెలిపారు.

హైదరాబాద్‌ను తీర్చిదిద్దిన తీరు స్ఫూర్తిదాయకం

ప్రపంచ దిగ్గజ కంపెనీలు తెలంగాణకు వచ్చి పెట్టుబడులు పెట్టేలా వారిని కేటీఆర్ మెప్పించి ఒప్పించిన తీరు అందరికీ ఆదర్శమని చెనాక్షా పేర్కొన్నారు. ఈ డిజిటల్ యుగంలో యువతకు హైదరాబాద్‌ను ఉపాధి అవకాశాలగనిగా తీర్చిదిద్దడం అద్భుతమని కొనియాడారు. ఔత్సాహికులైన యువతను పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు కేటీఆర్ వేసిన ప్రణాళికలు తెలంగాణలో గొప్ప ఫలితాలు సాధించాయని వివరించారు. పారిశ్రామిక రంగాన్ని పరుగులు పెట్టించడం ద్వారా కేటీఆర్ పదేండ్లలో రాష్ట్ర ఆర్థిక ప్రగతికి కూడా బంగారు బాటలు వేశారని అభినందించారు. స్వల్ప కాలంలోనే కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం కనీవినీ ఎరగని రీతిలో అభివృద్ధి సాధించేందుకు కేటీఆర్ తీసుకున్న అనేక నిర్ణయాలు కీలకపాత్ర పోషించాయని గుర్తుచేశారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రిగా దశాబ్దకాలంలో రూపొందించిన ప్రణాళికలు, సాధించిన విజయాల తాలూకు అనుభవాలను విద్యార్థులకు వివరించాలని లేఖలో విజ్ఞప్తిచేశారు. సుస్థిర అభివృద్ధికి ఎలా పునాదులు వేయాలో, పరిపాలనలో సాంకేతికతను జోడించి, మెరుపు వేగంతో ఎలా మెరుగైన ఫలితాలు సాధించాలో సూచనలు చేయాలని కోరారు.



'నమస్తే' కార్టూనిస్ట్ మృత్యుంజయ్‌కి జాతీయ గుర్తింపు

రోడ్డుభద్రతపై జాతీయ కార్టూన్ పోటీల్లో మొదటి స్థానం

హైదరాబాద్, ఫిబ్రవరి 7 (నమస్తే తెలంగాణ): నమస్తే తెలంగాణ కార్టూనిస్ట్ చిలువేరు మృత్యుంజయ్‌కి మరోసారి జాతీయ స్థాయి బహుమతి లభించింది. రోడ్డుభద్రతపై 'కార్టూన్ వాచ్' సంస్థ, ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర రవాణాశాఖ, రాయ్‌పూర్ ఆటోమొబైల్ డీలర్స్ అసోసియేషన్ సంయుక్తంగా జాతీయ స్థాయి కార్టూన్ పోటీలు నిర్వహించాయి. 'రోడ్డుభద్రత-హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించడం' అనే అంశంపై జరిగిన పోటీలో దేశవ్యాప్తంగా ఔత్సాహిక కార్టూనిస్ట్‌లు పాల్గొని సృజనాత్మక కార్టూన్‌లు వేశారు. ఇందులో మృత్యుంజయ్ మొదటి బహుమతి గెల్చుకున్నారు. హెల్మెట్ అంటే ప్రాణాలు కాపాడే సంజీవని అని చాటిచెప్పేలా మృత్యుంజయ్ కార్టూన్ గీశారు. హెల్మెట్ ప్రాధాన్యతను అద్భుతంగా ఆవిష్కరించిన మృత్యుంజయ్ కార్టూన్‌ను న్యాయనిర్ణేతలు మొదటి బహుమతికి ఎంపిక చేశారు. ఈ సందర్భంగా మృత్యుంజయ్‌కి పలువురు పాత్రికేయులు, కార్టూనిస్ట్‌లు అభినందనలు తెలిపారు.

మోసం చేయడమే కాంగ్రెస్ నైజం

- బీసీల గొంతు కోసిన రేవంత్‌రెడ్డి
- కాంగ్రెస్ అనుబంధ సంస్థగా పోలీసుశాఖ
- వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే.. వడ్డీతో పాటు చెల్లిస్తాం
- ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

ఖలీల్‌వాడి, ఫిబ్రవరి 7: మాట తప్పడం, మడమ తిప్పడం కాంగ్రెస్‌కు మాత్రమే ఉన్న పేటెంట్ హక్కు అని ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. ప్రజలను మోసం చేయడమే ఆ పార్టీ నైజమని మండిపడ్డారు. కుల గణన పేరిట రేవంత్‌రెడ్డి బీసీల గొంతు కోశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరు గ్యారెంటీలు అమలు చేయలేని కాంగ్రెస్ నేతలు ఓట్ల కోసం మళ్లీ గ్రామాల్లోకి వస్తున్నారని, హామీల అమలు ఏమైందని ప్రజలు వారిని నిలదీయాలని పిలుపునిచ్చారు. రైతుబంధు, తులం బంగారం, పింఛన్ల పెంపు వాటి హామీలు ఎగ్గొట్టిన కాంగ్రెస్ నేతలను గ్రామ పొలిమేరల వరకు తరిమికొట్టాలని తెలిపారు. నిజామాబాద్‌లోని బీఆర్ఎస్ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్‌పై నిప్పులు చెరిగారు. 2023 డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తామని, ఇప్పటికీ 20 లక్షల పైచిలుకు రైతులకు రుణమాఫీ కాలేదని మండిపడ్డారు. యాసంగి భరోసా సంక్రాంతికి ఇస్తమన్న మాట మార్చి 26 జనవరికి అని ఇప్పుడు మార్చి 31 అంటున్నారని ఎద్దేవాచేశారు. కల్యాణలక్ష్మి కింద తులం బంగారం ఎవరికిచ్చారో చెప్పాలని ఊరూరా చెల్లెమ్మలు కాంగ్రెస్ మోసగాళ్లను ప్రశ్నించాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల మోసాన్ని ఎండగట్టాలని విజ్ఞప్తి చేశారు. 'కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకొచ్చిన 420 రోజుల్లో 100 మందికి పైగా ఆటోడ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకున్నారని, గురుకులాల్లో కల్తీ ఆహారం తిని 55 మందికి పైగా విద్యార్థులు దుర్మరణం పాలయ్యారని, 30 మందికి పైగా చేనేతలు, 500 మందికి పైగా రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. పోలీసు శాఖ కాంగ్రెస్ అనుబంధ సంస్థగా మారిందని విమర్శించారు. అందరి జాతకాలు పింక్ బుక్‌లో ఎక్కిస్తున్నామని, వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమేనని, అప్పుడు వడ్డీ సహా చెల్లిస్తామని చెప్పారు. ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి, కాంగ్రెస్ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డి కుమ్మక్కై దోచుకుతింటున్నారని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం బీసీల గొంతు కోసిందని , వెనుకబడిన వర్గాలకు ద్రోహం చేస్తూ కాంగ్రెస్ నిజస్వరూపం బయట పెట్టుకున్నదని చెప్పారు. 30 లక్షల మేర బీసీ జనాభాను తక్కువ చేసి చూపారన్నారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను తుంగలో తొక్కిన కాంగ్రెస్‌ను స్థానిక ఎన్నికల్లో నిలదీయాలని, కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌కు కామాను చెరిపేసి ఫుల్‌స్టాప్ ఎందుకు పెట్టారో బీసీలు ప్రశ్నించాలని సూచించారు. తమిళనాడుకు భక్తవత్సలం, పశ్చిమబెంగాల్‌కు సిద్ధార్థ శంకర్ రే లాగే రేవంత్‌రెడ్డి కూడా రాష్ట్ర చివరి కాంగ్రెస్ సీఎంగా చరిత్రలో నిలిచిపోతాడని వ్యాఖ్యానించారు.

తెలంగాణ భవన్‌లో పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులతో కలిసి మీడియాతో మాట్లాడుతున్న కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవీప్రసాద్

కాంగ్రెస్ పాలనలో విశ్రాంత ఉద్యోగుల అరిగోస

- రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వకపోవడం విడ్డూరం
- ఆందోళనలో 8,764 మంది విశ్రాంత ఉద్యోగులు
- బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవీప్రసాద్

హైదరాబాద్, ఫిబ్రవరి 7(నమస్తే తెలంగాణ): 'కాంగ్రెస్ 14 నెలల పాలనలో బెనిఫిట్స్ అందక విశ్రాంత ఉద్యోగులు అరిగోసపడుతున్నరు.. ఇండ్లల్లో ప్రశాంతంగా ఉండాల్సిన వారు కోర్టులు, కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నరు.' అని బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవీప్రసాద్ ఆవేదన వ్యక్తంచేశారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు హమీద్, శ్రీనివాస్‌రెడ్డి, శ్యామ్‌రావు, రాఘవేందర్‌తో కలిసి విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ అధికారం చేపట్టిన ఆరునెలల్లోగా ఇస్తామని చెప్పిన పీఆర్సీ ఊసేలేదని, డీఏలకు దిక్కులేదని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. గతేడాది మార్చి నుంచి జనవరి 31 వరకు 8,764 మంది రిటైర్డ్ అయిన ఉద్యోగులకు జీపీఎఫ్, జీఎల్ఐ ఇవ్వకుండా ప్రభుత్వం మోసం చేస్తున్నదని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి పాలనలో అటు రైతుల నుంచి ఉద్యోగుల దాకా ఏ ఒక్క వర్గమూ సంతోషంగా లేదని విమర్శించారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తల వేతనాలు రూ.26 వేలకు పెంచుతామని చెప్పి నట్టేట ముంచారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ట్రెజరీ ద్వారా వేతనాలు పొందే ఉద్యోగులు తప్ప.. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఒకటో తేదీన వేతనాలు అందే పరిస్థితి లేదన్నారు. కేసీఆర్ పాలనలో విరమణ పొందిన రోజే బెనిఫిట్స్ అందించేవారని గుర్తుచేశారు.

30సార్లు ఢిల్లీకి వెళ్లి తెచ్చింది గుండు సున్నా..

కేసీఆర్ కేంద్రంతో సఖ్యత లేని కారణంగానే రాష్ట్రానికి నిధులు రావడంలేదని దుష్ప్రచారం చేసిన రేవంత్‌రెడ్డి.. ఇప్పుడు సఖ్యతగా ఉండి సాధించిందేంటని దేవీప్రసాద్ నిలదీశారు. 30సార్లు ఢిల్లీకి వెళ్లి ఆయన రాష్ట్రానికి తెచ్చిన నిధులెన్నో చెప్పాలని ప్రశ్నించారు. కనీసం ఆయన సొంతజిల్లాను సస్యశ్యామలంగా మార్చే పాలమూరు-రంగారెడ్డికి జాతీయహోదా సాధనలో విఫలమయ్యారని పేర్కొన్నారు. కులగణన, ఎస్సీ వర్గీకరణపై ఆయా వర్గాలతోపాటు కాంగ్రెస్ నాయకులే సంతృప్తిగా లేరని దేవీప్రసాద్ ఆరోపించారు. అందుకు నిదర్శనం కాంగ్రెస్ ఎమ్మెల్సీయే కులగణన నివేదిక కాల్చివేయడమని గుర్తుచేశారు. రాష్ట్రంలో నిర్బంధకాండ కొనసాగుతున్నదని, ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, తగిన సమయంలో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్తారని హెచ్చరించారు.

- **బాధితులకు చేయూతనివ్వాలి:మాజీ ఎంపీ వినోద్**

వర్ధన్నపేట, ఫిబ్రవరి 7: రహదారులపై ప్రమాదవశాత్తు గాయాలపాలైన క్షతగాత్రులకు తక్షణమే సహాయం అందించాలని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ సూచించారు. శుక్రవారం దమ్మన్నపేట సమీపంలో ఓ యువకుడు ద్విచక్ర వాహనంపై వస్తూ కుక్కను తప్పించబోయి మంద రాకేశ్(20) అనే యువకుడిని ఢీ కొట్టాడు. అదే సమయంలో స్టేషన్‌ఘన్‌పూర్ నుంచి వర్ధన్నపేట వైపు వస్తున్న వినోద్‌కుమార్ వెంటనే తన వాహనంలో క్షతగాత్రుడిని వర్ధన్నపేట దవాఖానకు పంపించారు.

మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం కర్కాల గ్రామంలో ఎర్రబెల్లి దయాకర్‌రావుకు తమ గోడు విన్నవించుకుంటున్న రైతు వీర సోమయ్య

నీళ్లను ఎత్తుకుపోతుంటే ఎమ్మెల్యే ఏం చేస్తున్నరు?

- కర్కాల రైతులకు అండగా ఎర్రబెల్లి

తొర్రూరు, ఫిబ్రవరి 7 : పాలేరు (బయ్యన్న) వాగులో నీళ్లను మంత్రి ఎత్తుకుపోతుంటే స్థానిక ఎమ్మెల్యే ఏం చేస్తున్నరని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మండిపడ్డారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం కర్కాల గ్రామం పాలేరు (బయ్యన్న) వాగును శుక్రవారం ఎర్రబెల్లి సందర్శించారు. సాగు నీరు అందక పొలాలు ఎండిపోతుండడంతో ఆ గ్రామ రైతులు మాజీ మంత్రి దయాకర్‌రావుకు ఫోన్ చేసి తమ వేదనను చెప్పుకొన్నారు. జిల్లాలో వివాహ వేడుకల్లో పాల్గొన్న ఆయన, రైతుల పిలుపునకు వెంటనే స్పందించి పాలేరు (బయ్యన్న) వాగును సందర్శించారు. రైతుల గోస విన్న మాజీ దయాకర్‌రావు ఇరిగేషన్ శాఖ సీఈ, ఎస్ఈ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి కర్కాల రైతుల పరిస్థితిని వివరించారు. దీంతో రెండు రోజుల్లో నీరు విడుదల చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు.

ఎస్సీల వినతులన్నీ బుట్టదాఖలు!

- 2011జనాభా లెక్కలు వద్దని 8 వేల వినతులు
- ఏకసభ్య కమిషన్‌కూ దళితసంఘాల విజ్ఞప్తులు
- అయినా ఆ లెక్కల ఆధారంగానే వర్గీకరణ
- కాంగ్రెస్ సర్కారు తీరుపై దళిత నేతల ఆగ్రహం
- కులగణన ఎందుకు చేశారంటూ మండిపాటు

హైదరాబాద్, ఫిబ్రవరి 7 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ ప్రజాపాలనలో దళితసంఘాల వినతులన్నీ బుట్టదాఖలయ్యాయి. తాజాగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలుకు ప్రామాణికంగా తీసుకున్న జనాభా లెక్కలే నిదర్శనంగా నిలుస్తున్నాయి. దీంతో ప్రభుత్వ తీరుపై దళితసంఘాలు నిప్పులు చెరుగుతున్నాయి. ఇది సుప్రీంకోర్టు నిబంధనలకు విరుద్ధమంటూ ఆగ్రహం వ్యక్తం చేయడమేగాకుండా అభ్యంతరం వ్యక్తంచేస్తున్నాయి. 2011 ఎస్సీ జనాభా లెక్కల ఆధారంగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను అమలుచేయాలని ఏకసభ్య కమిషన్ ఇచ్చిన నివేదికను ప్రభుత్వం ఆమోదించడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలుకు తగిన సిఫారసులు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చైర్మన్‌గా క్యాబినెట్ సబ్‌కమిటీని, అదేవిధంగా హైకోర్టు మాజీ న్యాయమూర్తి షమీమ్ అక్తర్ నేతృత్వంలో ఏకసభ్య జ్యుడీషియల్ కమిషన్‌ను ఏర్పాటుచేసిన విషయం తెలిసిందే. ఈ కమిషన్ పలు దఫాలుగా సమావేశమై రిజర్వేషన్ల వర్గీకరణపై ప్రజాసంఘాల అభిప్రాయం తీసుకున్నది. ఆన్‌లైన్‌తోపాటు ఆఫ్‌లైన్‌లోనూ దళిత సంఘాల నుంచి అభిప్రాయాలు సేకరించింది. అయితే ఒక్క ఆన్‌లైన్ ద్వారానే రాష్ట్రవ్యాప్తంగా దాదాపుగా 2వేలకు పైగా, ఆఫ్‌లైన్ ద్వారా దాదాపు 100కు పైగా దరఖాస్తులు వచ్చినట్లు సమాచారం. ఏకసభ్య కమిషన్ చైర్మన్ షమీమ్ సైతం జిల్లాల వారీగా బహిరంగ విచారణలు నిర్వహించారు. ఈ సందర్భంగా దళితసంఘాలు పెద్దఎత్తున పాల్గొని డిమాండ్లను ముందుపెట్టాయి. 8వేలకు పైగా విజ్ఞప్తులు వచ్చినట్లు అధికారవర్గాలే వెల్లడిస్తున్నాయి. ఇదిలా ఉండగా వచ్చిన విజ్ఞప్తుల్లో చాలా వరకు ఎస్సీల వర్గీకరణ శాస్త్రీయంగా చేపట్టాలని కోరినట్టు తెలుస్తున్నది. 90 శాతానికి పైగా దళితసంఘాలన్నీ 2011 నాటి జనాభా లెక్కల ఆధారంగా కాకుండా ప్రస్తుత జనాభా లెక్కలను ప్రామాణికంగా తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నట్టు సమాచారం. ఆ లెక్కల ఆధారంగానే ఎస్సీ మాదిగ, ఎస్సీ మాల, ఎస్సీ ఉపకులాలుగా విభజించి రిజర్వేషన్లను ఖరారు చేయాలని కోరినట్టు అధికార వర్గాలు వెల్లడించాయి. అయితే క్యాబినెట్ సబ్‌కమిటీ, ఏకసభ్య కమిషన్ మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహరించాయని దళితసంఘాలు మండిపడుతున్నాయి.

2011తో పోల్చితే పెరిగిన జనాభా..

2011లో ఉమ్మడి రాష్ట్రంలో సేకరించిన జనాభా లెక్కలను ఆధారం చేసుకొని కమిషన్ రిజర్వేషన్లను వర్గీకరించింది. తెలంగాణ రాష్ట్రంలో 52,17,684 మంది ఎస్సీ జనాభా ఉన్నట్టు నిర్ధారించింది. రాష్ట్రంలోని 59 షెడ్యూల్ కులాలను 3 గ్రూపులుగా విభజించింది. ఎస్సీలకు అమలుచేస్తున్న 15 శాతం రిజర్వేషన్లను కూడా ఏ గ్రూపులోని 15 ఎస్సీ కులాలకు 1 శాతం, బీ గ్రూపులో 18 ఎస్సీ కులాలకు 9 శాతం, సీ గ్రూపులో 26 కులాలకు 5 శాతం రిజర్వేషన్ అమలుచేయాలని సిఫారసు చేసింది. ఈ నివేదికను కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదించింది. అయితే సర్కారు తీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తున్నాయి. సుప్రీంకోర్టు తీర్పు మేరకు తాజా గణాంకాలను పరిగణలోకి తీసుకుని వర్గీకరణ అమలుచేయాల్సి ఉన్నదని, అందుకు విరుద్ధంగా 2011 నాటి లెక్కలను పరిగణలోకి తీసుకోవడమేంటని దళితసంఘాలు నిప్పులు చెరుగుతున్నాయి. అంతేకాకుండా ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న అనేక ఎస్సీ కులాలు ప్రస్తుతం తెలంగాణలో లేవని పేర్కొంటున్నాయి. ప్రస్తుతం నిర్వహించిన ఇంటింటి సర్వే నివేదిక ప్రకారం రాష్ట్రంలో ఎస్సీలు 61,84,319(17.43 శాతం) పెరిగారని గుర్తుచేస్తున్నాయి. దాదాపు 9.60 లక్షల జనాభా పెరిగిందని వెల్లడిస్తున్నాయి. రూ.160 కోట్లు ఖర్చుపెట్టి శాస్త్రీయపద్ధతిలో ఇంటింటి సర్వే నిర్వహించి కులగణన నిర్వహించామని చెబుతున్న ప్రభుత్వం ఆ లెక్కలను ఎందుకు పరిగణలోకి తీసుకోలేదని ప్రశ్నిస్తున్నాయి. విద్యా, ఉపాధి, సామాజిక స్థితిగతులను అధ్యయనం చేయకుండా రిజర్వేషన్ల వర్గీకరణ అమలుచేయడంతో నష్టమే తప్ప మెజార్టీ ఎస్సీ కులాలకు ఒనగూరేది ఏమీ ఉండబోదని మండిపడుతున్నాయి. కాంగ్రెస్ సర్కారు తీరును తీవ్రంగా తప్పుబడుతున్నాయి. 2014 ఎస్‌కేఎస్ సర్వే ప్రకారమైతే 64 లక్షలకు పైగా ఎస్సీ జనాభా ఉందని, ఇప్పుడు జనాభానే తగ్గించారని దుమ్మెత్తిపోస్తున్నాయి.

నేతకానిలను ఎస్సీ-డీ గ్రూపులో చేర్చాలి

- మాజీ ఎంపీ, 'నేతకాని' నాయకుడు వెంకటేశ్
- నేతకానిల పోరాటానికి సంపూర్ణ మద్దతు: మందకృష్ణ

మీడియాతో మాట్లాడుతున్న మందకృష్ణ, చిత్రంలో బోర్లకుంట వెంకటేశ్

ఖైరతాబాద్, ఫిబ్రవరి 7: జనాభా దామాషా ప్రకారం నేతకాని సామాజిక వర్గాన్ని ఎస్సీ సీ గ్రూప్ నుంచి వేరు చేసి డీ గ్రూపులో చేర్చి 3 శాతం రిజర్వేషన్లు కల్పించాలని మాజీ ఎంపీ, నేతకాని కులసంఘాల జాతీయ అధికార ప్రతినిధి డాక్టర్ బోర్లకుంట వెంకటేశ్ నేత డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఎస్సీ వర్గీకరణలో నేతకాని సామాజిక వర్గానికి తీరని అన్యాయం చేశారని ఆరోపించారు. హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎస్సీ కులాల్లో అధిక జనాభా కలిగిన మూడో అతి పెద్దదైన నేతకాని సామాజిక వర్గానికి న్యాయబద్ధంగా, చట్టబద్ధంగా రావాల్సిన వాటాను అందించకుండా కుట్రలు చేశారని ధ్వజమెత్తారు. దీని వెనుక మాలల హస్తం ఉన్నదని ఆరోపించారు. ప్రభుత్వంతో కలిసి తమపై అణచివేత ధోరణిని ప్రదర్శిస్తున్నారని చెప్పారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ వర్గీకరణ పంపకాల్లో నేతకానీలకు అన్యాయం జరిగిందని, వారి న్యాయబద్ధ పోరాటానికి సంపూర్ణ మద్దతునిస్తామని చెప్పారు. సమావేశంలో నేతకాని విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సాయిని ప్రసాద్, నేతకాని కుల సంఘం అధ్యక్షుడు దుర్గం రాజేశ్, ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దర్శనాల భువనచంద్ర, బోర్లకుంట దీపక్‌కుమార్, దుర్గం శేఖర్, వినోద్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కీలకమంత్రి అసంతృప్తి

మొదటిపేజీ తరువాయి...

మారిందని ఆవేదన వ్యక్తంచేసినట్టు తెలిసింది. ఢిల్లీలో ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో విడిగా భేటీ అయిన సందర్భంలో.. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కులగణన అంశం చర్చకు వచ్చినట్టు తెలిసింది. రాష్ట్రంలో జరిగిన కులగణనను రాహుల్‌గాంధీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారని, ఇక్కడ వచ్చే ఫలితాలను దేశానికి రోల్‌మోడల్‌గా చూపించాలని అనుకున్నారని ఈ సందర్భంగా కేసీ వేణుగోపాల్ అన్నట్టు తెలిసింది. దీనిపై సదరు మంత్రి ప్రతి సమాధానం ఇస్తూ... తాము చేపట్టిన సర్వే బీసీ ప్రజలను సంతృప్తి పరచలేకపోయిందని, వారి జనాభను తక్కువచేసి చూపించే కుట్ర జరిగినట్టుగా భావిస్తున్నారని వివరించారని తెలిసింది. 48 నియోజకవర్గాల మీద తమ ప్రాబల్యం ఉన్నట్టు బీసీ నేతలు నమ్ముతున్నారని, ఈ నియోజకవర్గాల సంఖ్యను తగ్గించి చూపేందుకే బీసీ జనాభాను తగ్గించారని బీసీ సంఘాలు ఆరోపిస్తున్నట్టు రాష్ట్రానికి చెందిన సదరు అగ్రనేత అధిష్ఠానానికి వివరించినట్టు సమాచారం.

New Seltos Tech is now badass | It's not only badass to look at, but also to look out of. Enjoy the great view offered by the dual pane panoramic sunroof, now at an unbeatable price. Rush to the nearest dealership now!

Badass. Technology. Redefines the segment, yet again

Dual Pane Panoramic Sunroof — gives you a mesmerising view.
Cruise Control — allows you to maintain a set speed.
R16 - 40.56 cm (16") Hyper Metallic Alloy Wheels — are absolute showstoppers.
20.32 cm (8.0") Touchscreen Navigation — for an engaging, intuitive display experience.
Smart Key with Push Button Start — for the power of convenience at your fingertips.

Host of other Badass Features: Full Digital Cluster with 10.5 cm (4.2") Color TFT MID | 20.32 cm (8.0") Touchscreen with Wireless Android Auto & Apple CarPlay | Steering Mounted Audio Controls, All Door Speakers, Front Tweeters, Bluetooth | USB Type-A Port | Type-C USB Charger (Front x1 and Rear x2) | Front 12V Power Outlet | All Door Power Windows | Illuminated Window Button (All Doors) | Electric Adjustable Outside Rear View Mirror with Turn Signal Indicator | Smart Key with Push Button Start/ Stop | Smart Key Remote Engine Start/ Stop | Motion Sensor in Smart Key | Shark Fin Antenna | Star Map LED DRLs | Sound Mood Lamp | Ambient Lighting

Kia Service | 3 Years Unlimited km Warranty | Extended Warranty** Up to 5 Years | My Convenience Plus* Best-in-class Cost of Ownership | IoT Based Smart Services`` | 24x7 | 3 Years Nationwide RSA^

For more information, contact: **1800 108 5000** | 093195 91407 | www.kia.com/in | Book Kia Seltos | Look for "Kia India"

Terms & Conditions Apply. *Ex-showroom price of Seltos G1.5 HTK (O) 6MT. The product & feature images shown in this ad is for representation purpose only. Features and specifications as shown may not be part of standard fitment and may vary. The color shown are subject to availability and may not be available across all variants and may differ slightly from those shown in this ad. Segment is defined as Mid SUV whose length lies between 4 220 - 4 390 mm and width between 1 760 - 1 810 mm.**3 Years standard warranty and 2 years extended warranty. ``IoT based workshops for live vehicle tracking for digital experience. ^RSA coverage across India except Andaman & Nicobar Islands and Lakshadweep. *My Convenience Plus, the most unique comprehensive peace of mind program. The specifications and features may vary depending on models/ variants. Kia India Pvt. Ltd. (Formerly known as Kia Motors India Private Limited) reserves the right to make any changes with respect to the trims colors, specifications and other details of any model as mentioned in this ad or to discontinue any model without prior notice. For more details visit your local Kia dealership. Kia India Pvt. Ltd. (Formerly known as Kia Motors India Private Limited) urges you to follow traffic rules these are meant to keep you safe on roads.

Car Kia: Gachibowli, Tel: 7799906846; Jubilee Hills, Tel: 7997858880; Financial Dist., Tel: 7330888041 **Landmark Kia:** Medipally, Tel: 9281428303; Bowenpally, Tel: 9347997583 **Prospera Kia:** Malakpet, Tel: 08047361555 **Automotive Kia:** Kondapur, Tel: 7995699908; Nagole, Tel: 7995999404; Secunderabad, Tel: 7995999146; RC Puram, Tel: 6309908117; AS Rao Nagar, Tel: 7670858585 **Malik Kia:** Kukatpally, Tel: 7399346666; Himayathnagar, Tel: 7995999340